


మహిళా కబడ్డీ పోటీలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈనెల 19, 20, 21 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయా యాదవ్, ఎపిఎస్ చైర్మన్ శిరీష భార్గవి కోరారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్లను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్థానిక మహిళా పాయ్లలో ఈ పోటీలు చేపడుతున్నామన్నారు. మొదటి బహుమతిగా 50వేలు, రెండవ బహుమతిగా 40 వేలు, మూడో బహుమతిగా 30 వేలు, నాలుగో బహుమతిగా 20 వేల రూపాయలు చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతులను అందించనున్నామని తెలిపారు. రాష్ట్ర మహిళా కబడ్డీ జట్లు ఇప్పటికే తమ వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ లెంక వరలక్ష్మి, పొట్నూరు పద్మ, కార్పొరేటర్లు తాళ్లపూడి సంతోషి కుమారి, దుప్పాడ సునీత, రేగాన రూపాదేవి, తదితరులు పాల్గొన్నారు.

జనవరి నుంచి రెండో దఫా ఆరోగ్య సురక్ష

- త్వరలో జారీకానున్న ఉత్తర్వులు
- 20 నుంచి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్, అవగాహన

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

2024 జనవరి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య శిబిరాలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 20 నుంచి ఇంటింటా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ యాప్ డౌన్లోడ్ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈనేపథ్యంలో రూపొందించిన బ్రోచర్ను 18వ తేదీన సిఎం జగన్మోహన్రెడ్డి దూర దృశ్య కార్యక్రమం ద్వారా ఆవిష్కరించనున్నారు. రెండోవిడత ఆరోగ్య సురక్షకు సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు వెలువడనున్నట్టు సమాచారం. ఈ సారి గ్రామ స్థాయిలో కాకుండా మండల కేంద్రాలు, పక్కపక్క గ్రామాలకు అందుబాటులో ఉండే ఊళ్లల్లో పెట్టాలని ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. మండలం యూనిట్గా నెలలో నాలుగు శిబిరాలు చొప్పున ఆరు నెలల పాటు నిర్వహించేందుకు ప్రణాళి రూపకల్పన జరుగుతోంది. ఇవి కూడా మంగళ, శుక్రవారాల్లో నిర్వహించాలని ప్రభుత్వం సూచన ప్రాయంగా ఇప్పటికే చెప్పింది. మొదటి దఫా నిర్వహించిన జగనన్న శిబిరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అంతకు మించిన సంఖ్యలో వైద్యారోగ్య పరీక్షలు నిర్వహించినట్టుగా అధికారులు చెబుతున్నారు. విజయనగరం జిల్లాలో తొలి విడత నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 2,53,679 మందికి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. వీరందరికీ కలిపి 2,90,000 ఆరోగ్య పరీక్షలు చేశారు. మొత్తంగా 8,541 మందిని వివిధ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. వీరిలో 3,954 మంది కేటరాక్ట్, మిగిలినవారు ఇతర వ్యాధులతోనూ బాధపడుతున్నారు. రిఫర్ చేసిన కేసుల్లో ఇప్పటి వరకు 1185 కేసులు ఆసుపత్రులకు వెళ్లాయి. 173మంది ఆసుపత్రుల్లో జాయిన్ అయ్యారు. వీరిలో 157మందికి సర్జరీలు చేయించుకున్నట్టు సమాచారం. 151 మంది ఇప్పటికే ఇళ్లకు చేరారు. ఆసుపత్రులకు రానుపోను ఛార్జీలు, ఇతర ఖర్చులు కూడా ప్రభుత్వమే భరించిందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మందికి ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేసి ఆసుపత్రి సేవలు, గుండె, ఊపరితిత్తులు, కంటి తదితర సర్జరీలు చేసినట్టుగా ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. సురక్ష శిబిరాలకు వచ్చినవారిలో ఎక్కువ మందికి బిపి, సుగర్, కంటి చూపు సమస్యలతో ఉన్నట్టుగా వైద్యులు గుర్తించారు.



ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య సేవలందిస్తున్న సిబ్బంది (ఫైల్)

ఆరోగ్య శ్రీ సమాచారం తెలుసుకోవడంతోపాటు సంబంధిత ఆసుపత్రుల్లోని ఆరోగ్య మిత్రలను ఇంటినుంచే సంప్రదించేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్ను, కరపత్రాన్ని రూపొందించింది. ఆరోగ్య శ్రీ కొత్తకార్డులను కూడా ప్రభుత్వం పంపిణీ చేయనుంది. వీటిని ఈనెల 18న సిఎం జగన్మోహన్రెడ్డి లాంఛనంగా ఆవిష్కరించనున్నారు. అదే రోజు జిల్లా కేంద్రంతోపాటు సిహెచ్సిలు, పిహెచ్సిల్లో కూడా దూర దృశ్య కార్యక్రమం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, వైద్యారోగ్య శాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. 20వ తేదీ నుంచి వైద్యారోగ్య శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటికీ వెళ్లి యాప్ను డౌన్లోడ్ పెట్టించడంతోపాటు ఆపరేటింగ్ గురించి వివరించనున్నారు. తద్వారా వివిధ జబ్బులకు సంబంధించిన నెట్ వర్కు ఆసుపత్రులను గుర్తించడంతోపాటు సంబంధిత ఆసుపత్రుల్లోని ఆరోగ్య మిత్రను నేరుగా ఫోన్లో సంప్రదించుకోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా ఖచ్చితమైన సమాచారంతో రోగులు ధైర్యంగా ఆసుపత్రులకు వెళ్లవచ్చని, సమయం ఆదా అవుతుందని అధికారులు చెప్తున్నారు. దీనికితోడు ఆరోగ్య శ్రీ కార్డుదారులు ఆయా ఆసుపత్రుల్లో పొందాల్సిన సదుపాయాలు, హక్కుల గురించి కూడా ఇంటి నుంచే తెలుసు కోవచ్చునేది ప్రభుత్వ భావనగా ఉంది.

విద్యారంగ సమస్యలపై పోరాటం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్

ప్రజాశక్తి-నెల్లిమర్ల

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ అన్నారు. నెల్లిమర్లలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 31వ జిల్లా మహాసభలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో ఏ విద్యార్థికి ఎటువంటి సమస్య వచ్చినా మొట్టమొదట స్పందించి ఆ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. దానికి ప్రత్యక్ష ఉదాహరణ జిల్లాలో ఒక ఎమ్మెల్యే కూడా సాధించలేని ఒక కాలేజ్ హాస్టల్ను ఎస్ఎఫ్ఐ విజయనగరం జిల్లా కమిటీ పోరాడి సాధించిందని అన్నారు. ఈ ఏడాది కాలంలో చేసిన సైకిల్ యాత్రలు, నిరవధిక నిరాహార దీక్షలు విద్యారంగ సమస్యల పరిష్కారానికి మంచి కృషి చేశాయని తెలిపారు. ఈ ఉద్యమ స్ఫూర్తిని జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకత్వం కొనసాగించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు పక్షాన ఆలోచించాలని, జిల్లాలో సంక్షేమ హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, 2014లో కేటాయించిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి నిధులు తక్షణమే సమకూర్చాలని, మెడికల్ కళాశాలలో సీట్ల సంఖ్య పెంచి, డబ్బులతో సీట్లు కొనే ధోరణి మానుకోవాలని అన్నారు. ఖాళీగా ఉన్న లెక్చరర పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, పాఠశాలల విలీనాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నాయకత్వం ఈ మహాసభల స్ఫూర్తితో అలుపెరుగని పోరాటం చేసి ఆ సమస్యల పరిష్కరించుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మహాసభల్లో పలు తీర్మానాలు ఆమోదించారు.



ప్రతినిధుల సభలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్

ఆమోదించిన తీర్మానాలు

● జూనియర్ కాలేజీలో ఖాళీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలి. మధ్యాహ్న భోజనం, పుస్తకాలు పంపిణీ చేయాలి. ● బొబ్బిలి , నెల్లిమర్ల ప్రాంతాల్లో డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి. పెంచిన ఫీజులు తగ్గించాలి. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి. ● పాఠశాల విలీనం ఆపాలి. నాడు-నేడు వేగవంతం చేయాలి. ● ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం చేయాలి. ● జెఎన్టియుజివికి నిధులు కేటాయించి ప్లేస్మెంట్లు కల్పించాలి. ● కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం పనులు వేగవంతం చేసి తొందరగా పూర్తి చేయాలి. ● సంక్షేమ హాస్టల్లో మెస్ ఛార్జీలు పెంచాలి. సొంత భవనాలు ఏర్పాటు చేయాలి, ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి. ● విద్యార్థినులకు హాస్టల్లో శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయాలి. ● విద్యార్థులు బస్సు పాస్ తీసుకుంటున్న ప్రాంతాలకు సమయానికి బస్సు సదుపాయం కల్పించాలి. రాజాంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి. ● ప్రభుత్వం మెడికల్ కాలేజీలో జీవో 107, 108 రద్దుచేసి అందరినీ కన్వీనర్ కోటాలోనే సీట్లు భర్తీ చేయాలి. ● స్టీల్ ప్లాంట్ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి. జిల్లాలో మూతపడిన జ్యూట్మిల్లులను తెరిపించాలి. ● ప్రత్యేక హోదా , విభజన హామీలను అమలు చేయాలి. ● బకాయి ఉన్న విద్యాదీవెన, వసతి దీవెన నిధులు విడుదల చేయాలి. ● జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు స్కాలర్ షిప్లు అమలు చేయాలి. ● ఎంఆర్ఎ కళాశాలను ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలి. ● ప్రతి నియోజకవర్గ కేంద్రంలోను టెక్నికల్ విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలి.

జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రాము, వెంకటేష్



రాము, వెంకటేష్

మహాసభ సందర్భంగా 29 మందితో జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షులుగా డి.రాము, కార్యదర్శిగా సిహెచ్ వెంకటేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పూడి రామ్మోహన్, వి.చినబాబు, సిహెచ్ రామకృష్ణ, జె .రవికుమార్, ఎం.సౌమ్య ఎం.వెంకీ, జిల్లా కోశాధికారిగా ఎం.హర్ష, జిల్లా సహాయ కార్యదర్శులుగా జగదీష్, సమీరా, పి.రమేష్, కె .రమేష్ , హరికృష్ణ ,లావణ్య ఎన్నికయ్యారు.



బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, నాయకులు

5 లక్షల మందితో యువగళం సభ

ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-భోగాపురం

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభకు 5 లక్షల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మండలంలోని పోలిపల్లి సమీపంలో చేపడుతున్న యువగళం ముగింపు సభ ఏర్పాట్లను మాజీమంత్రి నిమ్మకాయల చినరాజప్పతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విలేకరులతో మాట్లాడారు. ఈ సభలో తీసుకునే నిర్ణయాలతో పార్టీకి జరిగే మేలు కంటే రాష్ట్రంలోని 5 కోట్ల ఆంధ్రులకు జరిగే ప్రయోజనాలే ఎక్కువని చెప్పారు. సభకు కార్యకర్తలను తరలించేందుకు బస్సులను ఆర్టిసి ఎమ్డిని అడిగితే ఇవ్వలేదని తెలిపారు. దీంతో ప్రయివేట్ బస్సుల్లో వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. సభకు ఐదు లక్షల మంది హాజరయ్యేలా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో టిడిపి నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఉత్తరాంధ్ర జోనల్ ఇన్ఛార్జి దామచర్ల సత్య, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్ఛార్జి కర్రోతు బంగార్రాజు, ఇచ్ఛాపురం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, భోగాపురం మండల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆరో రోజుకు అంగన్వాడీల సమ్మె

- సమ్మెకు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఎండిఎం వర్కర్లు, విఒఎలు సహకరించాలని పిలుపు
- పలు సంఘాల మద్దతు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు చేపట్టిన సమ్మె ఆరోరోజుకు చేరుకుంది. ఆదివారం అంగన్వాడీలంతా గ్రామాల్లో పిల్లల తల్లిదండ్రులను కలిసి తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం సమ్మె విచ్ఛిన్నానికి పాల్పడితే ప్రతిఘటన తప్పదని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్సు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పైడిరాజు, ఎస్.అనసూయ తెలిపారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన నిరసన శిబిరం వద్ద విలేకర్లతో వారు మాట్లాడారు. ప్రభుత్వం ఆర్థికపరమైన సమస్యలు పరిష్కరించ కుండా తూతూ మంత్రంగా చర్చలు జరిపి లబ్ధిదారుల వద్ద తప్పుడు ప్రచారం చేయిస్తుందని అన్నారు. గత 30 నుంచి 35 ఏళ్లుగా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు సేవలందిస్తున్న తమకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోరాడుతుంటే అధికారులపై ఒత్తిడితెచ్చి తాళాలు పగులగొట్టి కేంద్రాలను ప్రారంభించే చర్యలను మానుకోవాలని కోరారు. అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్పిలు, మధ్యాహ్నం భోజన కార్మికులు, ఉపాధ్యాయులు, విఒఎలు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు తమ సమ్మెకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపచేయాలని కోరారు. లేదంటే ఈ పోరాటాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. సమ్మెకు ఆర్టిసి ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.రాములు, డిపో అధ్యక్షులు సిహెచ్వి రావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.త్రినాధ్, హమాలీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, ఎఆర్ఎల జిల్లా అధ్యక్షులు కె. గురుమూర్తి తదితరులు మద్దతు తెలిపారు. సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు వి.లక్ష్మి, జిల్లా అధ్యక్షులు బి.పైడిరాజు, జిల్లా కమిటీ సభ్యులు ప్రభా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, జిల్లా కార్యదర్శి జగన్మోహన్రావు, ఉపాధ్యక్షులు బి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

అంగన్వాడీ ఉద్యమ నిర్మాత శారదకు నివాళి

విశాఖ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నిర్మాత, మహిళా ఉద్యమ నేత డి.శారద 19వ వర్ధంతి సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.పైడిరాజు, ఎస్.అనసూయ ఆధ్వర్యాన నివాళులర్పించారు. శారద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టివి రమణ, జిల్లా కార్యదర్శి జగన్మోహన్రావు, ఉపాధ్యక్షులు బి.సుధారాణి , ఆశ వర్కర్స్ నాయకులు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల మద్దతు కోరిన అంగన్వాడీలు

గజపతినగరం : గజపతినగరం సెక్టార్ పరిధిలోని గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లో అంగన్శాడీ కార్యకర్తలు ఆదివారం తమ గ్రామాల్లో చిన్నారుల తల్లులను కలిసి తమ సమ్మెకు మద్దతు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న తమకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమ్మె చేస్తున్నామని తెలిపారు. అయినాప్రభుత్వం పట్టించుకోకుండా సచివాలయ సిబ్బందితో కేంద్రాల తాళాలను పగులగొట్టి బలవంతంగా తెరిపిస్తున్నారని ఆవేదన చెందారు. గజపతి నగరం, పురిటిపెంట, గుచ్చిమి తదితర చోట్ల తల్లులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది కేంద్రాలను తెరిచినా పిల్లలను మాత్రం పంపించబోమన్నారు. చిన్నారులను సచివాలయ సిబ్బంది ఎలా చూస్తారని ప్రశ్నించారు. సమ్మెకు తామంతా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి జ్యోతి, సెక్టార్ నాయకులు నాగమణి, ఎం.పార్వతి, పి.అనురాధ, సౌజన్యం తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అంగన్వాడీలు



విలేజ్ క్లినిక్ సేవలు భేష్

- పిహెచ్సిల్లో శతశాతం వైద్యులు
- జగనన్న సురక్షలో 2,53,679 మందికి ఆరోగ్య తనిఖీలు
- 8,541 మంది ఆసుపత్రులకు రిఫర్
- ప్రజాశక్తితో డిఎంహెచ్ఒ భాస్కరరావు ముఖాముఖి

జిల్లాలో విలేజ్ క్లినిక్ సేవలు భేష్గా అందుతున్నాయని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఎస్.భాస్కరరావు తెలిపారు. పిహెచ్సిల్లో శతశాతం వైద్యులు ఉన్నారని, మౌలిక సదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో ఉన్నాయని స్పష్టం చేశారు. అవసరమైన చోట నూతన భవనాలు కూడా చేపడుతున్నట్టు తెలిపారు. జగనన్న సురక్ష వైద్య శిబిరాల ద్వారా జిల్లా వ్యాప్తంగా 2,53,679 మందికి ఆరోగ్య తనిఖీలు చేపట్టినట్టు వివరించారు. వీరిలో గుండె, ఊరితిత్తులు, కంటి చూపు మందగించడం తదితర సమస్యలతో బాధపడుతున్న 8,541 మందిని వివిధ ఆసుపత్రులకు రిఫర్ చేసినట్టు చెప్పారు. 2024 జనవరి నుంచి రెండో విడత జగనన్న సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్టు ఆయన చెప్పారు. ఈ వారం తనను కలిసిన ప్రజాశక్తికి ముఖాముఖి ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే....

- ప్రజాశక్తి, విజయనగరం ప్రతినిధి

విలేజ్ హెల్త్ క్లినిక్ వ్యవస్థ ఎలా నడుస్తోంది?

జిల్లా వ్యాప్తంగా 482 విలేజ్ హెల్త్ క్లినిక్లు ఉన్నాయి. వీటన్నింటిలోనూ బిఎస్సి నర్సింగ్ అర్హతగల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. వీరంతా స్థానిక గ్రామ సచివాలయ పరిధిలోని ఎఎన్ఎం గ్రామాల్లోని ఆశా వర్కర్లతో సమన్వయం చేసుకుని రోజూ ఒక పూట క్లినిక్లోనూ, మరో పూట ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రాథమిక వైద్యంతోపాటు భవిష్యత్తులో గ్రామ స్థాయిలోనే ప్రసవ సేవలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

విలేజ్ క్లినిక్లలో ఎలాంటి సేవలు అందుబాటులో ఉంటాయి?

బిపి, సుగర్తోపాటు డెంటల్, కేన్సర్ తదితరాల స్క్రీనింగ్, గర్భిణులు, బాలింతలకు అవసరమైన వైద్యంతోపాటు దాదాపు 12రకాల వైద్య సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. మలేరియా, డెంగీ, హెచ్ఐవి, సుగర్ తదితర 14రకాల వైద్య పరీక్షలు కూడా ఇదే క్లినిక్లో నిర్వహిస్తున్నారు. వీటన్నింటికీ సంబంధించిన మందులు, వైద్యపరికరాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

పిహెచ్సిల్లో వైద్యపోస్టులు, భవనాలు సంగతి ఎలా ఉంది?

జిల్లా వ్యాప్తంగా 48 పిహెచ్సిలు ఉండగా, వీటిలో 6 పిహెచ్సిలకు నూతన భవనాలు మంజూరయ్యాయి. వీటిలో జామి, ఎల్.కోట, కొత్తవలస, చల్లపేట, అలమండ, వియ్యంపేట పిహెచ్సిలు ఉన్నాయి. రెండు పిహెచ్సిల భవనాలు ఇప్పటికే పూర్తయ్యాయి. వియ్యంపేట మినహా మిగిలిన అన్ని పిహెచ్సిల్లోనూ ఇద్దరు చొప్పున వైద్యులు ఉన్నారు. వియ్యంపేటలో ఒక వైద్యపోస్టు నియామకం న్యాయ స్థానం పరిధిలో ఉండడం వల్ల ఇంకా భర్తీ కాలేదు.

పిహెచ్సిలు, విలేజ్ క్లినిక్లలో మీ పర్యవేక్షణ ఎలా ఉంది?

గడిచిన 6నెలల్లో సుమారు 80వరకు పిహెచ్సిలను సందర్శించి వైద్యులను అప్రమత్తం చేయడం, తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఇదే క్రమంలో చిన్నచితకా సమస్యలు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నాను. విలేజ్ క్లినిక్లలో కూడా కమ్యూనిటీ హెల్ ఆఫీసర్ల ఉండేందుకు రెండు అదనపు గదులు ఉన్నాయి. రోగులను తనిఖీ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయి. రోగులు కూడా ఎంతో విశ్వాసంతో క్లినిక్లకు వస్తున్నారు. ముఖ్యంగా ఇంటింటి సేవలు ప్రజలకు అందుతున్నాయి.



జగనన్న సురక్షలో ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించారు?

జిల్లాలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో 2,53,679 మందికి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించాం. వీరందరికీ కలిపి 2,90,000 వైద్యారోగ్య పరీక్షలు చేపట్టి అవసరమైన ముందులు పంపిణీ చేశాం. కొంతమందిని మెరుగైన వైద్యసేవలు, సర్జరీల కోసం ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేశాం.

ఆసుపత్రులకు రిఫర్ చేసిన కేసులు ఎన్ని?

మొత్తంగా 8,541 మందిని వివిధ ఆసుపత్రులకు రిఫర్ చేశాం. వీరిలో 3,954 మంది కేటరాక్ట్, మిగిలినవారు ఇతర వ్యాధులతో బాధపడుతున్నారు. రిఫర్ చేసిన కేసుల్లో ఇప్పటి వరకు 1185 కేసులు ఆసుపత్రులకు వెళ్లాయి. 173మంది ఆసుపత్రుల్లో జాయిన్ అయ్యారు. వీరిలో 157మందికి సర్జరీలు చేయించుకున్నట్టు సమాచారం. 151 మంది ఇప్పటికే ఇళ్లకు చేరారు.

వైద్యశిబిరాల్లో ఎలాంటి కేసులు ఎక్కువగా బయటపడ్డాయి?

సురక్ష శిబిరాలకు వచ్చినవారిలో ఎక్కువ మందికి బిపి, సుగర్, కంటి చూపు సమస్యలతో ఉన్నట్టుగా వైద్యులు గుర్తించారు. వీరితోపాటు కంటిచూపు మందగించడం, గుండె, ఊపరితిత్తులు వంటి సమస్యలు కూడా బయటపడ్డాయి. వీరిలో అవసరమైనవారిని ఆసుపత్రులకు రిఫర్ చేసి, ఉచితంగా వైద్యం చేయడమే కాకుండా, రానుపోను ఛార్జీలు, ఇతర ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తోంది.

మిగిలిన గ్రామాల్లో వైద్యశిబిరాలు కొనసాగుతాయా?

2024 జనవరి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య శిబిరాలు ప్రారంభం కానున్నాయి. ఈసారి గ్రామ స్థాయిలో కాకుండా మండల కేంద్రాలు, పక్కపక్క గ్రామాలకు అందుబాటులో ఉండే ఊళ్లల్లో పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. మండలం యూనిట్గా నెలలో నాలుగు శిబిరాలు చొప్పున ఆరు నెలల పాటు నిర్వహించేందుకు ప్రణాళి రూపకల్పన జరుగుతోంది. ఇవి కూడా మంగళ, శుక్రవారాల్లో నిర్వహించాలని ప్రభుత్వం సూచన ప్రాయంగా ఇప్పటికే చెప్పింది.

నేడు లీడ్ ఇండియా ఆధ్వర్యాన శిక్షణ

ప్రజాశక్తి-విజయనగరం కోట

లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ఎంపిక చేసి వారిలో దేశం పట్ల, సమాజం పట్ల, విద్యపరంగా స్ఫూర్తిని నింపే కార్యక్రమం సిఎంఎల్డిపి (క్రిటికాల్ మాస్ డెవలప్మెంట్ ప్రోగ్రాం) రెండో దశలో గుర్తించిన 440 మంది విద్యార్థులను ఛేంజ్ ఏజెంట్లుగా మార్చేందుకు హెచ్ఎంలకు, ఉపాధ్యాయులకు వాలంటీర్లకు సోమవారం జిల్లా పరిషత్ హాలులో శిక్షణ ఇవ్వనున్నట్లు లీడ్ ఇండియా ప్రతినిధి బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీడ్ ఇండియా ఫౌండర్ డాక్టర్ ఎన్. బి. సుదర్శన్ ఆచార్య, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరావు పాల్గొని శిక్షణ ఇస్తారని తెలిపారు .

సామాజిక సేవలో పింఛనుదార్ల పాత్ర కీలకం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సామాజిక సేవలో పింఛన్దారుల పాత్ర కీలకమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అభిప్రాయపడ్డారు. ఆదివారం అఖిలభారత పింఛన్ దారుల సంఘం వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి హాజరయ్యారు. ముందుగా వార్షికోత్సవానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ కేవలం ఉద్యోగానికే గాని సామాజిక సేవకు అడ్డు కాదని అన్నారు. పింఛన్ దారులు సమిష్టిగా కృషి చేస్తే ఎన్నో విజయాలు సాధించవచ్చని అన్నారు. ఉద్యోగాలలో అందించిన సేవలను భవిష్యత్తులో కూడా సమాజానికి వినియోగపడాలని ఆశించారు. పింఛన్ దారులకు ఏ అవసరం ఉన్న తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, పింఛన్ దారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పెన్షన్ దార్లకు కంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో పెన్షన్ దార్లు పాల్గొన్నారు.



డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని సత్కరిస్తున్న పింఛనుదారుల సంఘం నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com

అంగన్వాడీలకు లోకం మాధవి సాయం

భోగాపురం : సమ్మెలో ఉన్న అంగన్వాడీలకు జనసేన నెల్లిమర్ల నియోజకవర్గ నాయకులు లోకం మాధవి సహాయం ప్రకటించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు వచ్చే ఒకరోజు వేతనాన్ని వారికి ఇస్తానని శనివారం సమ్మె శిబిరం వద్ద ఆమె తెలియజేశారు. నెల్లిమర్ల నియోజకవర్గ పరిధిలోని భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ, నెల్లిమర్ల మండలాల్లో ఉన్న సుమారు 400 కేంద్రాల్లోని అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు ఆ సాయం చేస్తానని చెప్పారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విజయనగరం టౌన్ : విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 20న బహుమతులు అందిస్తారని ఎస్ఇ మువ్వల లక్ష్మణరావు తెలిపారు. ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై సెమినార్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఇఇ పి.హరి పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన గౌరు


లోకేష్‌తో పాలవలస గౌరు

బాడంగి : యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని ఎస్‌టి సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలవలస గౌరు కలిశారు. ఈ సందర్భంగా ఎరుకుల సామాజిక తరగతి సమస్యలను లోకేష్‌కు ఆయన వివరించారు. జిఒ 52 తీసుకొచ్చి ప్రభుత్వం అసలైన ఎస్‌టిలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. లోకేష్ స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వచ్చాక జిఒ 52ను రద్దు చేస్తామని హామీనిచ్చినట్లు గౌరు వెల్లడించారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

విజయనగరం కోట : చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని టిడిపి మండల అధ్యక్షులు బొద్దల నర్సింగరావు అన్నారు. కొండకరకాం గ్రామంలో ఆదివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మరల ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు ఏయే పథకాలు అమలు చేస్తారో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాండ్రంకి గౌరి, రాంబాబు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా భక్తి సంగీత పోటీలు

విజయనగరం కోట : రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఆదివారం కొత్తగ్రహారం అకాడమీలో భక్తిసంగీత పోటీలు నిర్వహించారు. సుమారు 40మంది ఇందులో పాల్గొన్నారు. అకాడమీ గౌరవాధ్యక్షులు డాక్టర్ డివి శ్రీకాంత్, కార్యదర్శి డాక్టర్ రాధికారాణి, డిఎస్ఆర్ స్కూల్ కార్యదర్శి సూర్యలక్ష్మి, పాడేరు డిప్యూటీ కలెక్టర్ వేదుల శర్మ, యుకెకి చెందిన శాస్త్రి, మీనా పాల్గొన్నారు.ప్రిన్సిపల్ డాక్టర్ మండపాక రవి మాట్లాడుతూ గెలుపొందిన వారికి 23 తేదీ సాయంత్రం 6గంటలకు పేర్రాజు వారి 101వ జన్మదిన సభలో సర్టిఫికెట్, మెమెంటో అందజేస్తామని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-బొబ్బిలి


దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు రమేష్

స్థానిక క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బొబ్బిలి ప్రాంత వాసులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు దంత, నోటి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. దంత పరీక్షలను వైద్యులు జి.రమేష్, నోటి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కేన్సర్ వైద్య నిపుణులు మోనిషా షిల్లా నిర్వహించారు. రోగులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు శిబిరం నిర్వహించినట్లు ఎన్ఆర్ఐ సిఇఒ ఎస్.శ్రీనివాస్ చెప్పారు.


అనుపోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్, తదితరులు

ఘనంగా అనుపోత్సవం

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని బానాది గ్రామంలో గౌరీ పరమేశ్వరుల అనుపోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమలో వైసిపి ప్రజా ప్రతినిధులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, డిసిసిబి చైర్మన్ వివి చిన్న రామనాయుడు, జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎన్.వెంకట్రావు, వైసిపి మండల అధ్యక్షుడు ఎం.జగ్గు బాబు, కె.యశోద, గ్రామ సర్పంచ్ గళ్ల రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

గుషిణిలో 'మన ఊరిలో జనవాణి'

ప్రజాశక్తి-నెల్లిమర్ల

మండలంలోని గుషిణి పంచాయతీ పరిధిలో ఆదివారం జనసేన ఆధ్వర్యాన మన ఊరిలో జనవాణి కార్యక్రమం చేపట్టారు. జనసేన నియోజకవర్గ నాయకులు లోకం మాధవి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో గెలిచిన వెంటనే బహుళజాతి సంస్థలను నియోజకవర్గానికి తీసుకువచ్చి నిరుద్యోగులకు వారి విద్యార్హతలను బట్టి తగిన జీవనోపాధి కల్పిస్తానని హామీఇచ్చారు. తాగునీరు, డ్రెయినేజీ సమస్యలపై ప్రస్తావిస్తూ ప్రతీ వాడలో ఇదే సమస్య ఉందని, ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో కరుమజ్జి గోవింద్, సురేష్, వాసు, శేఖర్, నాగరాజు, రామచంద్ర, శివాజీ, యశ్వంత్, నాయుడు, బద్రి, కోటేశ్వరరావు, రేవల్ల రమణ పాల్గొన్నారు.


మన ఊరిలో జనవాణి కార్యక్రమంలో సమస్యలు తెలుసుకుంటున్న లోకం మాధవి

ఘనంగా సందీప్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మెరక ముడిదాం


సత్యా కళాశాలలో బాలుడికి కేక్ తినిపిస్తున్న బొత్స సందీప్

ధీర ఫౌండేషన్ అధినేత డాక్టర్ బొత్స సందీప్ జన్మదిన వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిపి తాడ్డి కృష్ణవేణి, మాజీ ఎంపిపి తాడ్డి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో గర్భాం మేజర్ పంచాయతీలోను, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్‌వి రమణరాజు ఆధ్వర్యంలో సోమలింగాపురంలోను, మండల వైసిపి అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో చిన బంటుపల్లి లోను, మండల జె సి ఎస్ కన్వీనర్ రాము ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనూ, బైరిపురం గ్రామ సర్పంచ్ పప్పల కృష్ణమూర్తి, మండల వైస్ ఎంపిపి కందుల పార్వతి ఆధ్వర్యాన పుట్టిన రోజు వేడుకలు జరిగాయి.

నెల్లిమర్ల : నగర పంచాయతీలో డాక్టర్ బొత్స సందీప్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీనగర్ కాలనీలో వైసిపి జిల్లా కార్యదర్శి గంటా సతీష్, పట్టణ మహిళా నాయకులు గంటా గౌరీదేవి ఆధ్వర్యంలో పేదలకు బట్టలు పంపిణీ చేశారు.

కొత్తవలస : వాగ్దేవి కళాశాలలో బొత్స సందీప్ బాబు పుట్టినరోజు వేడుకలను కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. అనంతరం కొత్తవలసలో చైతన్య బధిరుల మానసిక వికలాంగుల పాఠశాలలో పిల్లలకు అల్పాహారం, అన్నదాన కార్యక్రమం చేశారు. కళాశాల ప్రాంగణంలో, కొత్తవలస జంక్షన్‌లో 100 మందికి వస్త్రదానం చేశారు.

'గడపగడపకు..'లో సమస్యల గుర్తింపు

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కొత్తవలస


ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యలను గుర్తించి, తదుపరి పరిష్కారంపై దృష్టిసారిస్తున్నట్లు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని రెల్లి గ్రామంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకూ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏమైనా సమస్యలుంటే తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందిన సంక్షేమ పథకాలపై ఆరా, గ్రామాల్లో సమస్యల గుర్తింపు, తదుపరి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం, పరిష్కరించడం ఈ నాలుగు అంశాలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోని కీలక అంశాలని తెలిపారు. నేరుగా ప్రజలను కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఇంకా మెరుగైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, దానికి అనుసంధానంగా వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చాయన్నారు. ఏ గడప తొక్కినా ముఖ్యమంత్రి పట్ల కృతజ్ఞతాభావం వారి కళ్లల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. ఈ ప్రభుత్వం పదికాలాల పాటు సుపరిపాలనతో సాగడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, వైసిపి మండల అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, సర్పంచ్ అల్లం సత్యనారాయణ, జోడి రాములమ్మ, ఎంపిటిసి ఉగ్గిన గురూజీ, సీనియర్ నాయకులు మేలాస్త్రి అప్పారావు, గొరపల్లి రవికుమార్, పళ్ళ భీష్మ, సాల్మన్ పాల్గొన్నారు.

నెల్లిమర్ల : వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. పట్టణంలో 5, 6 వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజినీ, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, వైసిపి నగర పంచాయతీ అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, కార్పొరేషన్ల డైరెక్టర్లు మద్దిల వాసు, ఆర్.శ్రీనివాసరావు, నౌపాడ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


సంక్రాంతి కానుక చీరలతో విద్యార్థులు

అమ్మకు సంక్రాంతి కానుక

ప్రజాశక్తి-వేపాడ

బొద్దాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9, 10 తరగతి విద్యార్థులు ఆంగ్ల ఉపాధ్యాయులైన కర్రి మోహన్ రాజు వద్ద దాచుకున్న డబ్బులతో తమ తల్లులకు చీరలు కొని బహుమతిగా ఇచ్చారు. పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించే దిశగా కృషి చేసిన ఆంగ్ల ఉపాధ్యాయులు మోహన్ రాజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం వర్రి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

ప్రజాశక్తి-బొబ్బిలి


పింఛనుదారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ఆది వారం శ్రీకళా భారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. 75 ఏళ్లు దాటిన పెన్షనర్లను ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పెన్షనర్లు జాతి సంపదని, వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రౌతు రామమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదికి పెన్షన్ ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఒకటో తేదికి పెన్షన్ ఇచ్చేలా చూడాలని ఎమ్మెల్యే శంబంగిని కోరారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎల్.జగన్నాథం, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ధర్మవరం విద్యార్థి

ప్రజాశక్తి-శృంగవరపుకోట

మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పట్నాన సత్యనారాయణ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఎస్‌జిఎఫ్ అండర్ -19 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో 4 X 100 మీటర్ల పరుగుల పోటీలో సత్యనారాయణ బంగారు పతకం సాధించాడు. ఈ నెల 26వ తేదీ నుంచి 29వ తేది వరకు మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు హాజరుకానున్నట్లు పీడీ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. సత్యనారాయణను ప్రధానోపాధ్యాయులు బంగారు ఉమామహేశ్వరరావు, పీడీ లోకిరెడ్డి కృష్ణ, స్టాఫ్ సెక్రెటరీ వి.ఇ.సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

వినతులకు పరిష్కారమెప్పుడు?

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ

ప్రజాశక్తి-వేపాడ

జగనన్నకు చెబుదాం దరఖాస్తులకు పరిష్కారం ఎప్పుడని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత నెల 27న జిల్లా కలెక్టర్‌కు ఎస్.కోట నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా గుర్తించి, అకాల వర్షాలు వలన వరి పంట నీటి మునిగిన రైతులను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. ముంపు పొలాలను పరిశీలించి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయాన్ని అందజేయాలని వినతి పత్రం ఇచ్చామన్నారు. వ్యవసాయ అధికారులను పంపించి తగు చర్యలు తీసుకొని నివేదికను ప్రభుత్వాన్ని పంపిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. నేటికీ 21 రోజులైనా కనీస స్పందన కూడా లేకపోవడం బాధాకరమన్నారు. స్పందనలో ఇచ్చిన దరఖాస్తులకు పరిష్కారం కానప్పుడు జిల్లా నలుమూల నుంచి ప్రజల నుంచి వినతులు స్వీకరించడం దేనికని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ దరఖాస్తుపై తగు చర్యలు తీసుకోవాలని, లేదంటే నిరసన తెలుపుతామని చెప్పారు.

ప్రజలతో ఆడుకుంటున్న సిఎం

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఆంధ్రప్రదేశ్ ప్రజలతో ఆడుదాం - ఆంధ్ర పేరిట ముఖ్యమంత్రి ఆడుకుంటున్నారని బిజెపి అధికార ప్రతినిధి బవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భూ మాఫియా, అవినీతి, ఇసుక దోపిడీ, విధ్వంసకర సంఘటనలు పెరిగిపోయి ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. ఇదేమి న్యాయం అని అడిగితే దౌర్జన్యానికి పాల్పడుతున్నారన్నారు, న్యాయం చేయమని పోలీస్ స్టేషన్‌కు వెళ్తే కంప్లైంట్ ఇచ్చిన వారిపైనే పోలీసులు కేసులు పెడుతున్నారని అన్నారు. తిరుపతిలో జరిగిన బై ఎలక్షన్ మాదిరిగా నకిలీ గుర్తింపు కార్డులతో బోగస్ ఓట్లు తయారుచేసి దొంగ ఓట్లు చేర్చు తున్నారని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన టిడ్కో ఇళ్లను ఇప్పటివరకు సోనియానగర్‌లో గాని, సారిపల్లిలో గాని లబ్ధిదారులకు అందజేయలేదని అన్నారు, ఇన్ని వైఫల్యాలు పెట్టుకొని సిగ్గు లేకుండా ఏ విధంగా ఆడుదాం ఆంధ్ర అంటున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పానంగపల్లి అశోక్, అల్లూరి రామకష్ణరాజు, ఇమంది సుధీర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు ఎన్.ఈశ్వరరావు

సిసి రోడ్లు లేకపోవడం అన్యాయం

ప్రజాశక్తి-గుర్ల

దళిత కాలనీలో నేటికీ సిసి రోడ్లు లేకపోడం అన్యాయమని బిజెపి జిల్లా అధ్యక్షులు ఎన్.ఈశ్వరరావు అన్నారు. మండలంలోని పల్లిగండ్రేడులో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రాజేష్‌వర్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులిస్తున్నా వాటిని సక్రమంగా వినియోగించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్నా, ఎక్కడా ఆ విషయం చెప్పడం లేదని తెలిపారు. కేంద్రం నిధులతో రోడ్లు, సచివాలయ భవన నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ప్రచారంలో మద్యనిషేధం అమలు చేస్తామని చెప్పి, ప్రస్తుతం వీధికొక బెల్టుషాపును నడుపున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా 20 కుటుంబాలు బిజెపిలో చేరాయి. కార్యక్రమంలో పెనుమల పైడిరాజు, పెనుమల రామకృష్ణ, పెనుమల పైడయ్య, పెనుమల సంతోష్, దేబర్కి అప్పలనరసయ్య, పొట్నూరు బుజ్జి, పెనుమల తవుడు, పెనుమల రమణ, పాక నాగవల్లిక, ఎం.ఎస్.రాజు, టి.అప్పన్న, మజ్జి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ధీర ఫౌండేషన్ ఆధ్వర్యాన కుట్టు శిక్షణ

విజయనగరం : స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు నిర్వహించిన కుట్టు పనిపై శిక్షణ పొందిన అభ్యర్థులకు ఆదివారం సర్టిఫికెట్లు అందజేశారు. ధీర ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బొత్స సందీప్, ఆయన సతీమణి పూజిత, మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి చేతులు మీదుగా 60 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. బొత్స సందీప్ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ ధీర ఫౌండేషన్ గత మూడేళ్లగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నదని అన్నారు. సందీప్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ తమ వంతు సహకారం అందించడానికి ధీర ఫౌండేషన్ ముందు వుంటుందని పేర్కొన్నారు. సత్య కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవమణి, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల వికసిత్ భారత్

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని పాటూరు, ముకుందపురం గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్ కార్యక్రమం జరిగింది. ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు. బిజెపి నాయకుడు దొడ్డి సూర్యారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు.

నేడు ఆరోగ్యశ్రీపై అవగాహన

ప్రజాశక్తి-వేపాడ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం 12గంటలకు మెగా ఆరోగ్యశ్రీ అవేర్ నెస్ ప్రోగ్రాం వర్చ్యువల్ గా లాంచింగ్ చేస్తారని ఎంపిడిఒ పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలు, ఆర్‌బికెల వద్ద లైవ్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

BEFORE THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL - CUM-IV ADDITIONAL DISTRICT JUDGE (SC, ST COURT), AT VIZIANAGARAM
M.V.O.P. 463/2023

Between:
Narnadha Apparao ......Petitioner
And
Kallem Nageswara Rao and others ......Respondents

R-1 Kallem Nageswara Rao, S/o Suryanarayana, aged about 38 years, Hindu, Driver of A.P.S.R.T.C. Bus bearing No. AP-35-Z-0069, Residing at Merakamididam Village and Mandal, Vizianagaram District.

NOTICE

Please take notice that the above O.P., stands posted to **27-12-2023** for notice to the 1st respondent. You should appear in person or through an advocate at **10-30 AM** on the above said date in the above court.

If you not appear on the said date the above matter will be decided exparte.

P.A.N. Raju
Advocate for the petitioner
Vizianagaram

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
I.P. No. 24/2023.

Between:
Settikam Manga w/o Lakshminarayana, aged 50 years, Hindu, business, residing in E.H. Colony, near B.P. Colony, Garividi Village and Mandal, Vizianagaram District. ....Petitioner.

And:
1. Chinchinada Adilakshmi w/o Late Gangaraju, aged about 55 years, Hindu, House wife, Back side of B.P. Colony, Kondapalem Village, Garividi Mandal, Vizianagaram District, Cell No.9704554356.
2. Chinchinada Venkata Ramana s/o Late Gangaraju, aged bout 40 years, Hindu, Business, residing at back side of B.P. Colony, Kondapalem Village, Garividi Mandal, Vizianagaram Dist, Cell No.9704554356.
3. Medarametla Venkateswara Rao s/o not known, aged about 50 years, Hindu, residing at back side of Vantakam Restaurant, near Foot Ball ground, Kondapalem Village, Garividi Mandal, Vizianagaram District, Cell No.8328396115.
4. Sri Lakshmi w/o not known, aged about 45 years, c/o Medarametla Venkateswara Rao, residing at back side of Vantakam Restaurant, near Foot Ball ground, Kondapalem Village, Garividi Mandal, Vizianagaram District, 8328396115.
5. Suryakumari w/o not known, aged about 55 years, Hindu, Business, c/o Medarametla Venkateswara Rao, residing at back side of Vantakam Restaurant, near Foot Ball ground, Kondapalem Village, Garividi Mandal, Vizianagaram District, 8328396115.
6. Chelluboina Bhagya Lakshmi w/o Naga Simhachalam, aged about 45 years, Hindu, Business, residing at Teachers Colony, Garivid Village and Mandal, Vizianagaram District, Cell No.9985368847.
7. Jigada Radha w/o Satyam, aged about 40 years, Hindu, Busimess, near Suri Pan Shop, Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.9182979666.
8. Potta Dhana Lakshmi w/o Late Ramesh, aged about 55 years, Hindu, Business, residing at near E.H.Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No. 9848455047.
9. Varada Chaitanya c/o Potta Dhana Lakshmi w/o Late Ramesh, aged about 55 years, Hindu, Business, residing at near E.H.Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.9848455047.
10. Batchu Prabhakar Rao c/o Potta Dhana Lakshmi w/o Late Ramesh, aged about 55 years, Hindu, Business, residing at near E.H.Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.7013607685.
11. Batchu Lokesh Rao c/o Potta Dhana Lakshmi w/o Late Ramesh, aged about 55 years, Hindu, Business, residing at near E.H.Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.7386076831.
12. Gattu Appa Rao s/o not known, aged about 55 years, Hindu, Business, residing at near Suri Pan Shop, Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.7998806666.
13. Vanapalli Roja Ramani w/o Ramana, aged about 50 years, Hindu, House wife, near Suri Pan Shop, Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.9676956511.
14. Ajju Ramanamma w/o not known, aged about 55 years, Hindu, Business, residing at near Suri Pan Shop, Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.9652732893.
15. Javvadhi Adinarayana s/o not known, aged about 50 years, Hindu, Business, residing at back side of Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.9581786818.
16. Mamidi Yesudasu s/o not known, aged about 50 years, Hindu, Business, residing near Foot Ball ground, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.6301729129.
17. Javvadhi Achari s/o not known, aged about 55 years, Hindu, Business, residing at Back side of Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District.
18. Buridi Ramu s/o not known, aged about 50 years, Hindu, Business, residing at Jagannadha Colony, D.F.N. area, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.818456973.
19. Karnala Govinda Rao s/o not known, aged about 50 years, Hindu, Business, residing at Rekula Shed Colony, Garividi Village and Mandal, Vizianagaram District.
20. Sarampeta Adinarayana s/o not known, aged about 55 years, Hindu, Business, residing at New Teachers Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.7287813663.
21. Amara Vijaya Kumari w/o not known, aged about 55 years, Hindu, Medical shop, residing at Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.9603571603.
22. Visinigiri Anantha Rao s/o not known, aged about 50 years, Hindu, Business, residing at Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.7013597343.
23. Hindi Master s/o not known, aged about 55 years, Hindu, Teacher, residing at E.H.Colony, near Seetarama Kalyana Mandapam, Garividi Village and Mandal, Vizianagaram District.
24. Auto Prasad s/o not known, aged about 50 years, Hindu, Auto Owner, residing at E.H.Colony (Rekula Shed Colony), Garividi Village and Mandal, Vizianagaram District.
25. Kaduri Bangaramma s/o not known, aged about 55 years, Hindu, residing at Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District.
26. Vani Chaitanya s/o not known, aged about 40 years, Hindu, Private Employee, Back side of Vantakam Restaurant, Shreeram Nagar, Garividi Village and Mandal, Vizianagaram District, Cel No.9703662022.
27. Chitti Bhai s/o not known, aged 60 years, Hindu, Business, residing at New Teachers Colony, Garividi Village and Mandal, Vizianagaram District.
28. Bhimipalli Ramanamma w/o not known, aged about 58 years, Hindu, Business, residing at Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District.
29. Chutla Pydiraju s/o not known, aged about 55 years, Hindu, Mason, residing near Suri Pan Shop at Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District.
30. Buridi Varalu w/o not known, aged about 55 years, Hindu, Business, residing near Suri Pan Shop at Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District.
31. Basina Vijaya w/o not known, aged about 60 years, Hindu, Business, residing near Suri Pan Shop at Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District.
32. Surya Rao s/o not known, aged about 50 years, Hindu, Business, residing at New Teachers Colony, Garividi Village and Mandal, Vizianagaram District.
33. Theeda Ashok s/o not known, aged about 45 years, Hindu, Business, residing at Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.9014800484.
34. Kanoori Ratnam w/o not known, aged about 55 years, Business, residing at Facor Quarters, Shreeram Nagar, Garividi Village and Mandal, Vizianagaram District.
35. S.Lavanya w/o not known, aged about 45 years, Hindu, Business, residing at Badri Prasad Colony, Garividi Village and Mandal, Vizianagaram District.
36. Nakku Raju s/o not known, aged 65 years, Business, residing in E.H.Colony, APGVB back side, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.9985619219.
37. Sandhya w/o not known, aged 35 years, Hindu, residing in E.H.Colony last line, Sree Seetharama Aparatments, Garividi Village and Mandal, Vizianagaram District.
38. D.Appa Rao s/o not known, aged 65 years, Business, residing in E.H.Colony last line, Sree Seetharama Apartments, Garividi Village and Mandal, Vizianagaram District.
39. Mamidi Simma w/o not known, aged 40 years, Anganvadi Helper, residing B.P.Colony last line, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.7674998672.
40. Pandiri Narayanamma w/o not known, aged 30 years, residing in B.P. Colony, near Sun Shop, Garividi Village and Mandal, Vizianagaram District.
41. Teeda Appa Rao s/o not known, aged 35 years, Hindu, Business, residing in B.P. Colony, near Sun Shop, Garividi Village and Mandal, Vizianagaram District, Cell No.9553200261. .....Respondents.

ప్రకటన

పైనెంబరు ఇన్ సాల్వెన్సీ పిటిషనులో పిటిషనరు ఇన్ సాల్వెన్సీ ఏక్టు సెక్షను 19(2), 1955 ప్రకారము పిటిషనరును ఇన్ సాల్వెన్ట్ గా ప్రకటించమని శ్రీ కోర్టువారిని కోరినందున పేపరు ప్రకటన ఆర్డరు వేసినారు. సదరు పేపరు ప్రకటన అంశముల ప్రకారము ఐ.పి. 24/2023 గలది తే. 22-12-2023 దీన మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో వాయిదా కలదు. కనుక రెస్పాండెట్లుకు ఎట్టి అభ్యంతరములు ఉన్నను పెర్సనల్ గాని, ప్లీడరు గారి ద్వారా గాని **తే.22-12-2023 దీన ఉదయం గం.10-30 నిముషములకు** మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరు కావలసి యున్నది. లేనియెడల మీ పరోక్షములో పిటిషను ప్రొసీడింగ్సు జరుపబడును అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

సి.హెచ్.వేణుగోపాలరావు
న్యాయవాది, చీపురుపల్లి
సెల్ : 9440206282


వైవి సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న శివారెడ్డి

ఎయిర్‌పోర్టుకు భోగాపురం పేరు కూడా..

వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-భోగాపురం

ప్రస్తుతం నిర్మిస్తున్న ఎయిర్‌పోర్టుకు విశాఖపట్నంతోపాటు భోగాపురం పేరు కూడా ఉంటుందని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి తెలిపారు. విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించేందుకు శనివారం ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలతో కలిసి ఆయన వచ్చిన విషయం తెలిసిందే. జిఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అనే పేరు నిర్మాణ సంస్థ ప్రచారంలో ఉందని, ప్రహరీపై కూడా ఇదే పేరు రాస్తున్నారు కానీ భోగాపురం పేరు ప్రచారంలో లేదని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి.. సుబ్బారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నం విమానాశ్రయాన్ని ఇక్కడికి తీసుకొస్తుండటంతో ఆ పేరు ఉంటుందని చెప్పారు. దాంతోపాటు భోగాపురం పేరు కూడా ఉంటుందని తెలిపారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి-శృంగవరపుకోట

పట్టణంలోని శాఖ గ్రంథాలయానికి కర్ణాటక స్వామినాయుడు దంపతులు రూ.12 వేల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. స్వామినాయుడుకు గ్రంథాలయాధికారి దామోదర శ్రీధర్ కృతజ్ఞతలు తెలియజేశారు.